# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16-07-2018.**

## ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

ది.15.07.2018 వ తేదిన ఇన్ చార్జి కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ. కాంతి రాణా ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు ది. 15.07.2018 తేది రాత్రి 9.00 నుండి 11.00 గంటల వరకు విజయవాడ సిటీలోని 8 ముఖ్య కూడళ్ళనందు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలైన 1. ఘాట్ రోడ్ టోల్ గేటు 2. గొల్లపూడి వై జంక్షన్ 3. వై.వి.రావు ఎస్టేట్ 4. నేతాజీ బ్రిడ్జి 5. ఎన్.టి.ఆర్ సర్కిల్ 6. పడవలరేవు 7. ఫుడ్ జంక్షన్ 8. బుడమేరు సెంటర్ వద్ద రాత్రి రాత్రి 9.00 నుండి 11.00 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది వాహనదరులపై స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను ఆపిన 138 మోటార్ సైకిళ్ళు, 16 ఆటోలు, 12 కార్లు మొత్తం 166 వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఇందులో భాగంగా మధ్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను సీజ్ చేసి, వాహనాలను నడుపుతున్న వారి పైన చట్టప్రకారం చర్య తీసుకోవటం జరుగుతుంది. అదే విధంగా మధ్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ అధికారులకు సిఫారస్సు చేయటం జరుగుతుంది. 2018 వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 2933 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, మధ్యం సేవించి వాహనములను నడుపుతున్న చాలా మందికి కోర్ట్ జైలు శిక్షా విధించటం జరిగింది మరియు మధ్యం సేవించి వాహనములను నడుపుతూ పట్టుబడిన వారి వద్ద నుండి రు. 37,73,500/- ల ను జరిమానా విధించటం జరిగింది. కావున మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుంది. దీని వలన జీవనోపాదిని కోల్పోయిన వారు అవుతారు. కావున మధ్యం సేవించి వాహనములను నడుపరాదు.

ఈ కార్యక్రమంలో మధ్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 166 మందికి ఈ రోజు ది. 16.07.2018 వ తేది మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటల వరకు విజయవాడ సిటీ బందర్ రోడ్ లోని కే.యస్.వ్యాస్ కాంప్లెక్స్ లో శ్రీ. పామర్తి కృష్ణదాసు గారు, సైకియాట్రిస్ట్ మరియు శ్రీ. వాసు, వీడు అర్గానైజేషన్ శ్రీ. మురళి కృష్ణ, ఎ.సి.పి, ట్రాఫిక్, మరియు ఎం.వి.ఐ గార్ల ద్వారా వారిచే కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయి అని తెలిపారు. వాహనాల తనిఖీల సమయంలో పోలీసులు వాహనములను ఆపినప్పుడు అక్కడ నుండి తప్పించుకొనే ప్రయత్నంలో వాహనాలు ఆపకుండా అతివేగంతో వాహనములను నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ప్రజలు పోలీస్ వారికీ వాహన తనిఖీ సమయం లో సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తు న్నాము

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారు, ఏ.డి.సి.పి శ్రీ. నాగరాజు గారు, ఏ.సి.పి లు శ్రీ. మురళి కృష్ణ గారు, శ్రీ. శ్రావణ్ కుమార్ గారు, శ్రీ. రమేష్ గారు ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

--X--